థైమోసిన్‌ను ఉత్పత్తి చేసేది.. లింఫోసైట్లకు తోడ్పడేది..

అంతఃస్రావిక వ్యవస్థ

- శరీరంలో జరిగే సమన్వయం 2 రకాలుగా జరుగుతుంది.
  1. నాడుల ద్వారా
  2. హార్మోన్స్/రసాయన పదార్థాల ద్వారా
- నాడుల ద్వారా జరిగే సమన్వయం 'నాడీవ్యవస్థ' ఆధీనంలో ఉండగా, హార్మోన్ల ద్వారా జరిగే సమన్వయం 'అంతఃస్రావిక వ్యవస్థ' ఆధీనంలో ఉంటుంది.
- ఈ వ్యవస్థలో నాళాలు లేని గ్రంథులు ఉన్నాయి. వాటినే అంతఃస్రావిక గ్రంథులు/వినాళ గ్రంథులు అంటారు.
- **ఈ గ్రంథుల అధ్యయనం :** ఎండోక్రైనాలజి.
- Father of Endocrinology : థామస్ ఎడిసన్.
- ఇవి హార్మోన్స్ అనే రసాయన పదార్థాలను రక్తంలోకి విడుదల చేయడం ద్వారా అవి రక్తం ద్వారా ప్రయాణించి వివిధ భాగాలపైన అతి తక్కువ గాఢతలో చర్యలో పాల్గొంటుంది.
- హార్మోన్స్ చర్య జరిపే భాగాన్ని నిర్వాహక అంగం అంటారు.

ఈ వ్యవస్థలోని ముఖ్యమైన గ్రంథులు
1. పీయూష గ్రంథి
2. థైరాయిడ్ గ్రంథి
3. పారా థైరాయిడ్ గ్రంథి
4. అడ్రినల్ గ్రంథి
5. బీజకోశాలు
6. థైమస్ గ్రంథి
7. జరాయువు
8. క్లోమం

పీయూష గ్రంథి
- ఇది మెదడులోని హైపోథాలమస్ (అథోపర్యంకం) కాడకు అతుక్కొని బఠాణీ గింజ పరిమాణంలో ఉంటుంది.
- ఇది అంతఃస్రావిక గ్రంథుల్లో అతి చిన్నది (0.5–1 గ్రా.)
- దీన్ని మాస్టర్ గ్రంథి/ ప్రధాన గ్రంథి/King of all glands/Band Master అంటారు. కారణం ఇది అన్ని అంతఃస్రావిక గ్రంథులను తన ఆధీనంలో ఉంచుకొంటుంది.

నోట్ : దీని ఆధీనంలో లేని గ్రంథి– పారాథైరాయిడ్ గ్రంథి

ఇది ఉత్పత్తి చేసే హార్మోన్స్...

పెరుగుదల హార్మోన్
- ఇది పెరుగుదల్లో ముఖ్యపాత్ర పోషిస్తుంది. వ్యాయామ సమయంలో ఎక్కువ విడుదలవుతుంది.
- దీని స్రావం ఎక్కువ కావడం వల్ల పెరుగుదల అధికంగా జరగడాన్ని 'అతి దీర్ఘకాయత్వం' అంటారు
- దీని స్రావం ఎక్కువైతే పెరుగుదలతో పాటుగా కింది దవడ, కాళ్లు, చేతులు, ముందుకు విస్తరించడాన్ని 'అక్రోమెగలి'' అంటారు. (గొరిల్లా మాదిరి)
- ఇది లోపిస్తే పెరుగుదల తక్కువగా జరగడాన్ని 'మరుగుజ్జుతనం' అంటారు
- TSH (Thyroid stimulating hormone)
- ఇది థైరాయిడ్ గ్రంథి నుంచి థైరాక్సిన్ అనే హార్మోన్ విడుదలలో తోడ్పడుతుంది.

LH (Leutinising hormone/Lutrophin
- స్త్రీ బీజకోశాల నుంచి ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్‌ల విడుదలలో తోడ్పడుతుంది.

FSH (Follicle Stimulating Hormone



- స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థలో ప్రతి నెలకు ఒకసారి ఒక అండం ఉత్పత్తి చేయడానికి, ముష్కాల నుంచి శుక్రకణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది.

Prolactin (Lactogenic Hormone
- శిశువు జన్మించిన తర్వాత క్షీరగ్రంథుల్లో పాల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది.

MSH- (Melanocyte stimulating Hormone
- ఇది చర్మంలో ఉండే మెలనోసైట్స్ నుంచి 'మెలనిన్' అనే చర్మానికి రంగునిచ్చే పదార్థాన్ని ఉత్పత్తి చేయడానికి తోడ్పడుతుంది.
- ఒకవేళ మెలనిన్ లోపిస్తే చర్మం తెలుపు రంగులో ఉండటాన్ని 'అల్బునిజమ్'' అంటారు. ఆ ప్రజలను 'ఆల్బినో'లు అంటారు.

ఉదా: యూరోపియన్స్, ఆస్ట్రేలియన్స్
- మెలనిన్ ఎక్కువై చర్మం నలుపు రంగులో ఉండటాన్ని 'టానింగ్' అంటారు. ఉదా: వెస్టిండియన్లు, కెన్యా వాసులు

నోట్ : చర్మాన్ని శుద్ధి చేసే ప్రక్రియను కూడా 'టానింగ్' అంటారు.
- మోనోసైట్‌లకు వచ్చే క్యాన్సర్– 'మెలనోమా'
- మెలనిన్ ఉత్పత్తి సూర్యకాంతి(ఉష్ణోగ్రత)పై ఆధారపడి ఉంటుంది.
- మెలనిన్ అధ్యయనం– మెలనాలజి

ADH (Anti Diuretic Hormone
- ఇది విసర్జించే మూత్ర పరిమాణాన్ని తగ్గించి బి.పి.ని నియంత్రిస్తుంది.
- ఒకవేళ ఇది లోపిస్తే అధికంగా మూత్రాన్ని విసర్జించడాన్ని 'అతి మూత్రవ్యాధి'' (డయాబెటిస్ ఇన్సిపిడస్) అంటారు.
- దీని వల్ల నాలుక తడి ఆరిపోయి అధికంగా దాహం, డీ హైడ్రేషన్ కలుగుతుంది.

Oxytocin (Birth Hormone)
- ఇది ప్రసవ సమయంలో యోని దగ్గర ఉన్న కండరాలను సంకోచ, సడలికలకు గురిచేసి సుఖప్రసవానికి, పాల విడుదలకు తోడ్పడుతుంది.

2. అవటు గ్రంథి
- ఇది వాయు నాళానికి దగ్గర ఉండే అతిపెద్ద అంతఃస్రావిక గ్రంథి (25 గ్రా.)
- దీన్ని 'ఆడమ్స్ ఆపిల్' అంటారు. ఇది ఉత్పత్తి చేసే ముఖ్య హార్మోన్స్
  1. థైరాక్సిన్ 2. కాల్సిటోనిన్
- థైరాక్సిన్ ఉత్పత్తికి అయోడిన్ అనే మూలకం అవసరం

అయోడిన్ అధికంగా లభించే పదార్థాలు
సముద్రపు ఉత్పత్తులైన చేపలు : రొయ్యలు (అధికం) పీతలు, ఉప్పు, కలుపు మొక్కలు (Sea weeds)

పోటీ పరీక్షల ప్రత్యేకం
బయాలజీ

థైరాక్సిన్ ముఖ్య విధులు :
1. BMR ను పెంచడం
2. టాడ్‌పోల్ లార్వాలో రూపవిక్రియకు తోడ్పడటం
3. మూత్రవిసర్జన, శారీరక పెరుగుదల, మానసిక పరిపక్వత

BMR (Basal Metabolic Rate)
ఆధార జీవక్రియా రేటు
- ఒక జీవి ఆహారం తీసుకున్న కొంతకాలం తర్వాత గది ఉష్ణోగ్రత (27^0 సెంటీగ్రేడ్) వద్ద విశ్రాంతి సమయంలో దానిలో జరిగే జీవక్రియారేటు, ఇది పెరిగితే శక్తి ఉత్పత్తి జరిగి ఉష్ణం విడుదలై, పెరుగుదల జరుగుతుంది.
- BMR ను కొలిచే పరికరం – స్పైరోమీటర్
- థైరాక్సిన్ లోపిస్తే పిల్లల్లో కలిగే బుద్ధిమాంద్యత (మానసికంగా బలహీనంగా ఉండటం)ను 'కెటినిజమ్' అని పెద్దవారిలో BMR తగ్గి అలసట కలిగి, అధిక నిద్ర కలిగే శారీరక బలహీనతను 'మిక్సోడిమా' (గల్స్ వ్యాధి) అంటారు.
- థైరాక్సిన్ ఎక్కువైతే కొందరు వ్యక్తుల్లో కనుగుడ్లు వాచి బయటకు పొడుచుకుని రావడాన్ని 'ఎక్జాఫ్థాల్మిక్ గాయిటర్' (గ్రేవ్స్ వ్యాధి) అంటారు.
- అయోడిన్ లోపం వల్ల అవటుగ్రంథి వాపునకు గురికావడాన్ని 'సాధారణ గాయిటర్' అంటారు.

నోట్ : ధ్రువ ప్రాంతాల్లోని క్షీరదాల్లో ఈ గ్రంథిని తొలగిస్తే BMR జరగక శక్తి ఉష్ణం కాక జీవి చనిపోతుంది.

పార్శ్వ అవటు గ్రంథి
- ఇది థైరాయిడ్ గ్రంథికి పక్కన ఉంటుంది. (ఇవి 4 వరకు ఉంటాయి)
- ఇది ఉత్పత్తి చేసే హార్మోన్ పారాథార్మోన్
- పారాథార్మోన్ రక్తంలో ఎముకల్లో కాల్షియం, ఫాస్ఫరస్‌ల స్థాయిని పెంచగా, కాల్సిటోనిన్ తగ్గించి సమతాస్థితిలో ఉంచుతుంది.
- పారాథార్మోన్ లోపం వల్ల కండరాలు ఎల్లప్పుడూ సంకోచ స్థితిలో ఉండటాన్ని 'టెటాని' అంటారు.
- పారాథార్మోన్ అధిక స్రావం వ్లల ఎముకలు పెళుసుగా మారడాన్ని 'ఆస్టియోపోరోసిస్' అంటారు.

అధివృక్క గ్రంథి
- ఇది 1 జత మూత్రపిండాలపై టోపీ వలె ఉంటుంది.
- **దీనిలో 2 భాగాలు:** 1. వల్కలం, 2. దవ్వ

వల్కల హార్మోన్స్
- వీటి నుంచి ఉత్పత్తి అయ్యే హార్మోన్స్‌నే 'కార్టికా–యిడ్స్' అంటారు. ఇవి 3 రకాలు

గ్లూకో కార్టికాయిడ్స్
- దీనిలో ముఖ్యంగా కార్టిసాల్ ఉంటుంది.

దీని విధులు
1. CPF జీవక్రియల నియంత్రణ
2. ఒత్తిడిని తట్టుకోవడం వల్ల దీన్ని Stress Hormone అంటారు.
- ఇది ఎక్కువైతే శరీరంలోని కొవ్వు రక్తం ద్వారా ప్రయాణించి ముఖం, మెడలో పేరుకుపోయి వాయడాన్ని 'కుషింగ్ వ్యాధి/బఫెలో నెక్' అంటారు.

ఖనిజ కార్టికాయిడ్స్
- దీనిలో ఆల్డోస్టిరాన్ ఉండి శరీరంలోని నీరు, సోడియం (Na), పొటాషియం (k)ల స్థాయిని సమతాస్థితిలో ఉంచుతుంది.
- దీని లోపం వల్ల చెమట అధికంగా నష్టపోయి అలసట, నీరసం, నాలుకపై మచ్చలు ఏర్పడటాన్ని 'ఎడిసన్స్ వ్యాధి' అంటారు.

లైంగిక కార్టికాయిడ్స్
- ఇవి లైంగిక హార్మోన్లకు అనుబంధంగా పనిచేస్తుంది.
- ఇవి స్త్రీలల్లో ఎక్కువైతే మగవారి వలె మీసాలు రావడాన్ని 'విరిలిజం' అంటారు.

దవ్వ నుంచి ఉత్పత్తి అయ్యే హార్మోన్– ఎడ్రినలిన్
- ఇది ఉద్వేగ సమయంలో అంటే బాధ, కోపం, దుఃఖం, బీపీ, అతిశీతల పరిస్థితుల్లో పోరాడే సమయంలో ఉత్పత్తి అవుతాయి.

బీజకోశాలు
- ఇవి ముఖ్యంగా స్త్రీ బీజకోశాలు, ముష్కాలు

స్త్రీ బీజకోశాలు
- వీటి నుంచి ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ అనే రెండు హార్మోన్లు విడుదలవుతాయి.

ఈస్ట్రోజన్
- స్త్రీలల్లో రుతుక్రమ ప్రారంభాన్ని స్తనాభివృద్ధిని, కీచు గొంతుకు కారణమవుతుంది. వీటినే ద్వితీయ లైంగిక లక్షణాలు అంటారు.

ప్రొజెస్టిరాన్
- ఫలదీకరణం జరిగిన తర్వాత ఏర్పడిన పిండాన్ని గర్భాశయ గోడకు అతికించడంలో తోడ్పడుతుంది. దీన్ని పిండ ప్రతిస్థాపన అంటాం. రుతుచక్రం ఆగిపోవడానికి, మళ్లీ ఫలదీకరణ జరగకుండా చేయడానికి తోడ్పడుతుంది. గర్భాశయం పెరుగుదలకు, జరాయువు ఏర్పాటుకు అవసరం.
- గర్భ నిరోధక మాత్రల్లో ప్రొజెస్టిరాన్ ఉంటుంది.

ముష్కాలు
- వీటిలోని లీడిగ్ కణాల నుంచి పురుషుల్లో ద్వితీయ లైంగిక లక్షణాలను ప్రేరేపించే టెస్టోస్టిరాన్ అనే హార్మోన్ విడుదలవుతుంది. లోపం వల్ల నపుంసకత్వం కలుగుతుంది.

థైమస్/బాలగ్రంథి
- ఇది ఊపిరితిత్తులకు మధ్య, గుండెకు దగ్గరగా ఉంటుంది.
- ఇది చిన్న పిల్లలో మాత్రమే ఉండి యుక్త వయస్సు వచ్చేసరికి నశించిపోతుంది. కాబట్టి తాత్కాలిక అంతఃస్రావిక గ్రంథి.
- ఇది ఉత్పత్తి చేసే హార్మోన్–థైమోసిన్. ఇది లింఫోసైట్ల పరిపక్వతకు తోడ్పడుతుంది.

జరాయువు
- ఇది పెరుగుతున్న పిండానికి, తల్లి గర్భాశయ గోడకు మధ్య ఏర్పడే తాడువంటి నిర్మాణం
- ఇది hCG అనే హార్మోన్‌ను స్రవించి 'గర్భ నిర్ధారణలో' తోడ్పడుతుంది.

మాదిరి ప్రశ్నలు

1) **కింది వాటిలో సరైనది?**
   1. హార్మోన్స్ అతి తక్కువ గాఢతతో వివిధ భాగాలను ప్రభావితం చేస్తాయి
   2. శరీరంలో కేవలం హార్మోన్ల ద్వారానే సమన్వయం జరుగుతుంది
   1. 1 2. 2 3. 1, 2 4. ఏదీకాదు

2. **కింది వాటిలో అమైనో ఆమ్ల హార్మోన్ ఏది?**
   1. ఇన్సులిన్ 2. గ్లుకగాన్
   3. మెలనోనిన్ 4. ఆల్డోస్టిరాన్

3. **పీయూష గ్రంథి ఆధీనంలో లేని గ్రంథి?**
   1. పారాథైరాయిడ్ 2. అడ్రినల్ గ్రంథి
   3. థైరాయిడ్ గ్రంథి 4. బీజకోశాలు

4. **కింది వాటిలో సరైనది?**
   1. అంతఃస్రావిక గ్రంథుల్లో అతిచిన్న పీయూష గ్రంథి
   2. పీయూష గ్రంథి అంతఃస్రావ గ్రంథులను తన ఆధీనంలో ఉంచుకుంటుంది
   1. 1 2. 2 3. 1, 2 4. ఏదీ కాదు

5. **మెలనిన్ ఎక్కువై చర్మం నలుపు రంగులో మారడాన్ని ఏమంటారు?**
   1. అల్బునిజం 2. మెలనిజం
   3. టానింగ్ 4. ఆటవిజం

6. **మిక్సోడిమా, క్రెటినిజం ఏ హార్మోన్ లోపం వల్ల కలిగే వ్యాధులు?**
   1. థైరాక్సిన్ 2. కాల్సిటోనిన్
   3. పారాథార్మోన్ 4. అడ్రినలిన్

7. **కింది వాటిలో సరైనది?**
   1. ఆల్డోస్టిరాన్ అనేది ఒక గ్లూకోకార్టికాయిడ్
   2. లైంగిక కార్టికాయిడ్స్ స్త్రీలలో ఎక్కువైతే మగవారి వలె మీసాలు రావడాన్ని 'విరిలిజం' అంటారు.
   1. 1 2. 2 3. 1, 2 4. ఏదీకాదు

8. **జతపరచండి.**

హార్మోన్	లోపం వల్ల కలిగే వ్యాధి
1. ఆల్డోస్టిరాన్	ఎ. క్రెటినిజం
2. పారాథార్మోన్	బి. కుషింగ్ వ్యాధి
3. కార్టిసాల్	సి. టెటాని
4. థైరాక్సిన్	డి. ఎడిసన్స్ వ్యాధి

   1. 1–బి, 2–సి, 3–డి, 4–ఎ
   2. 1–బి, 2–డి, 3–సి, 4–ఎ
   3. 1–సి, 2–బి, 3–డి, 4–ఎ
   4. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ

9. **జతపరచండి.**

హార్మోన్స్	అధిక స్రావం వల్ల కలిగే వ్యాధులు
1. థైరాక్సిన్	ఎ. టానింగ్
2. పారాథార్మోన్	బి. గ్రేవ్స్ వ్యాధి
3. లైంగిక కార్టికాయిడ్స్	సి. ఆస్టియోపోరోసిస్
4. MSH	డి. విరిలిజం

   1. 1–బి, 2–సి, 3–డి, 4–ఎ
   2. 1–బి, 2–డి, 3–సి, 4–ఎ
   3. 1–బి, 2–సి, 3–ఎ, 4–డి
   4. 1–బి, 2–డి, 3–ఎ, 4–సి

సమాధానాలు

1. 1	2. 3	3. 1	4. 3	5. 3
6. 1	7. 2	8. 4	9. 1	

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..

విద్య, ఉద్యోగ సమాచారం

సెంట్రల్ వేర్‌హౌజింగ్‌లో...

ప్రభుత్వ సంస్థ సెంట్రల్ వేర్‌హౌజింగ్ కార్పొరేషన్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 179
- **పోస్టులు:** మేనేజ్‌మెంట్ ట్రెయినీ (జనరల్/టెక్నికల్), అకౌంటెంట్, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్, సూపరింటెండెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 12
- **వెబ్‌సైట్:** https://cwceportal.com

సీడీఎస్‌లో...

కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ (సీడీఎస్) ఎగ్జామినేషన్ (1)-2025 నోటిఫికేషన్‌ను యూపీఎస్సీ విడుదల చేసింది.
- యూపీఎస్సీ–కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (1)–2025
- **మొత్తం ఖాళీలు:** 457
- **విభాగాలు:** త్రివిధ దళాల్లో (ఇండియన్ మిలిటరీ అకాడమీ, నేవల్ అకాడమీ, ఎయిర్‌ఫోర్స్ అకాడమీ, ఆఫీసర్ ట్రెయినింగ్) ఖాళీలు ఉన్నాయి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 7
- **వెబ్‌సైట్:** https://www.upsc.gov.in

బీఎస్ఎఫ్‌లో...

బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 25
- **పోస్టులు:** స్పెషలిస్ట్, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్
- **నోట్:** ఈ పోస్టులకు మహిళలు మాత్రమే అర్హులు
- **విభాగాలు:** సర్జన్, రేడియాలజిస్ట్, పాథాలజిస్ట్, అనెస్థీషియస్ట్, ఆప్తాల్మాలజిస్ట్
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **వివరాల కోసం వెబ్‌సైట్:** https://rectt.bsf.gov.in

పోటీ పరీక్షల ప్రత్యేకం
- క్లాట్ 2025, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

పరకాల ఉద్యమకారుల ధ్యేయం ఏమిటి?

పోటీ పరీక్షల ప్రత్యేకం
చరిత్ర బిట్స్

1. **కింది వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ) : ఆంధ్ర ప్రాంతంలోని ప్రజలు ముల్కీ నిబంధనలు తమకు వ్యతిరేకమైనవని 'జై ఆంధ్ర ఉద్యమాన్ని' ప్రారంభించారు
కారణం (ఆర్) : 1972లో సుప్రీంకోర్టు ముల్కీ నిబంధనలు రాజ్యాంగపరంగా సక్రమమేనని ప్రకటించింది.
1) (ఎ) నిజం, (ఆర్) తప్పు
2) (ఎ) తప్పు, (ఆర్) నిజం
3) (ఎ), (ఆర్) నిజం, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
4) (ఎ), (ఆర్) నిజం, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు

2. **కింది జానపద పాటలను వాటిని రచించిన కవులను/గాయకులను జతపరచండి.**

ఎ. అమ్మా తెలంగాణమా, పొడుస్తున్న పొద్దు మీద	1. అభినయ శ్రీనివాస్
బి. నాగేటి సాళ్లల్ల నా తెలంగాణ	2. నందిని సిధారెడ్డి
సి. జైకొట్టు తెలంగాణ	3. గద్దర్
డి. ఉస్మానియా క్యాంపస్‌లో ఉదయించిన కిరణమా	4. పసునూరి రవీందర్

1) ఎ–3, బి–2, సి–4, డి–1 2) ఎ–3, బి–4, సి–1, డి–2
3) ఎ–3, బి–4, సి–2, డి–1 4) ఎ–4, బి–2, సి–3, డి–1

3. **తెలంగాణలోని కింది ప్రాంతాలను అక్కడి సంప్రదాయక ఉత్పత్తులతో జతపరచండి.**

ఎ. సిద్దిపేట	1. ఖద్దర్
బి. కోరుట్ల	2. ముత్యాలకు రంధ్రాలు వేయడం
సి. చందం పేట	3. గొల్లభామ చీరలు
డి. మెట్‌పల్లి	4. కాగితం తయారీ

1) ఎ–3, బి–4, సి–1, డి–2 2) ఎ–2, బి–4, సి–3, డి–1
3) ఎ–3, బి–4, సి–2, డి–1 4) ఎ–4, బి–3, సి–1, డి–2

4. **1947, సెప్టెంబర్ 2న జరిగిన పరకాల మారణ హోమం జలియన్ వాలాబాగ్ ఉదంతంతో పోల్చదగింది. పరకాల ఉద్యమకారుల ధ్యేయం ఏంటి?**
1) జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం
2) విదేశీ బట్టలు బహిష్కరించడం
3) నిజాం పాలనకు వ్యతిరేకత తెలపడం
4) బ్రిటిష్ ఆధిపత్యాన్ని నిరసించడం

5. **కింది వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ) : 1948లో హైదరాబాద్ భారతదేశంలో విలీనమైన తరువాత ముల్కీ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘించడం జరిగింది
కారణం (ఆర్) : సివిల్, పోలీస్ శాఖలకు చెందిన అనేక ఉద్యోగులను పక్క రాష్ట్రాల నుంచి ఇక్కడి శాంతిభద్రతలు పెంపొందించే పేరుతో తీసుకుని వచ్చారు.
1) (ఎ) నిజం, (ఆర్) తప్పు
2) (ఎ) తప్పు, (ఆర్) నిజం
3) (ఎ), (ఆర్) నిజం, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
4) (ఎ), (ఆర్) నిజం, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు

6. **కింది పోరాటాలను అవి జరిగిన క్రమంలో అమర్చండి.**
ఎ. మిలియన్ మార్చ్
బి. సంసద్ యాత్ర
సి. పల్లెపల్లె పట్టాలపైకి
డి. సడక్ బంద్
1) సి, ఎ, డి, బి 2) ఎ, డి, సి, బి
3) బి, సి, డి, ఎ 4) డి, సి, బి, ఎ

7. **కింది ప్రవచనాల్లో ఏది ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం – 2014కు సంబంధించి సరైనది కాదు?**
1) ఏపీకి అమరావతి రాజధానిగా ఉండటం
2) ఏపీ, తెలంగాణకు జిల్లా సరిహద్దులు మార్చుకోవడానికి అధికారం ఉండటం
3) రెండు రాష్ట్రాలకు ఒకే గవర్నర్ ఉండటం
4) 3వ అధికరణంలో తెలిపినట్లు ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాలు ఉండటం

8. **కింది వాటిలో పెద్దమనుషుల ఒప్పందంలో భాగం కానిది ఏది?**
1) విద్యాసంస్థల్లో, తెలంగాణ విద్యార్థులకు 3:1 నిష్పత్తిలో స్థానాల కేటాయింపు
2) తెలంగాణ ప్రాంతంలో వచ్చే అధిక ఆదాయాన్ని ఆ ప్రాంత అభివృద్ధికే వినియోగించాలి
3) ప్రభుత్వ ఉద్యోగాల్లో ముల్కీ నిబంధనల కొనసాగింపు
4) తెలంగాణ ప్రాంతీయ మండలి ఆధీనంలో వ్యవసాయ భూముల అమ్మకం

9. **2012, డిసెంబర్ 28న యూపీఏ ప్రభుత్వం తెలంగాణ విషయంగా ఒక అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. కింది పార్టీలు, వాటి నాయకులతో జతపరచండి.**

ఎ. కాంగ్రెస్	1. నారాయణ, గుండా మల్లేష్
బి. వైసీపీ	2. రాఘవులు, జూలకంటి రంగారెడ్డి
సి. సీపీఐ	3. మైసూరా రెడ్డి, కేకే మహేంద్ర రెడ్డి
డి. సీపీఎం	4. సురేష్ రెడ్డి, గాదె వెంకట రెడ్డి

1) ఎ–3, బి–4, సి–2, డి–1 2) ఎ–1, బి–3, సి–4, డి–2
3) ఎ–2, బి–4, సి–3, డి–1 4) ఎ–4, బి–3, సి–1, డి–2

10. **ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి హయాంలో 1969, జనవరిలో కుదిరిన అఖిలపక్ష తీర్మానాల్లో ముల్కీ నిబంధనల గురించి కింది వాటిలో సరైన ప్రవచనం ఏది?**
1) తప్పుడు ముల్కీ పత్రాలతో ఉద్యోగాలు పొందిన వారందరిని బదిలీ చేయాలి
2) జీవో నం. 36 విడుదల చేసి, తెలంగాణలో ముల్కీ కాని వారందరిని ఆంధ్ర ఉద్యోగులుగా కొనసాగించాలి
3) తెలంగాణలో ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా నియమించిన వారందరిని క్రమబద్ధీకరణ చేయాలి
4) ముల్కీ నిబంధనలను ప్రభుత్వ విభాగాలకు మాత్రమే కాకుండా ఇతర సంస్థలకు కూడా అన్వయించాలి

11. **కింది వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ) : హైదరాబాద్ నగర హద్దుపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ ప్రజలు ఆనందోత్సాహాలతో పరవశించారు
కారణం (ఆర్) : 2009, అక్టోబర్‌లో సుప్రీంకోర్టు హైదరాబాద్ 'ఫ్రీజోన్' గా ఉంటుందని తీర్పు ఇచ్చింది.
1) (ఎ) నిజం, (ఆర్) తప్పు
2) (ఎ) తప్పు, (ఆర్) నిజం
3) (ఎ), (ఆర్) నిజం, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
4) (ఎ), (ఆర్) నిజం, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు

12. **కింది పండుగలను వాటి ప్రాధాన్యతతో జతపరచండి.**

ఎ. మొహర్రం	1. షావల్ నెలలో తొలిరోజు
బి. ఈద్ ఉల్ ఫితర్	2. మేక/గొర్రెను బలిచేయడం
సి. ఈద్ ఉల్ జుహా	3. పార్శీల నూతన సంవత్సరం
డి. నౌరోజ్	4. తాజియా ఊరేగింపు

1) ఎ–2, బి–3, సి–4, డి–1 2) ఎ–4, బి–1, సి–2, డి–3
3) ఎ–2, బి–1, సి–4, డి–3 4) ఎ–1, బి–4, సి–3, డి–2

13. **కింది వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ) : తెలంగాణ ఉద్యమానికి 1956లో ఏపీ రాష్ట్ర ఆవిర్భావంతోనే బీజాలు వేశారు
కారణం (ఆర్) : ఆంధ్రరాజకీయ నాయకులు ఆధిక్యత క్రమేణ తెలంగాణ ప్రజలను కేవలం ప్రేక్షకుల మాత్రంగా మార్చారు
1) (ఎ), (ఆర్) నిజం, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2) (ఎ), (ఆర్) నిజం, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3) (ఎ) నిజం, (ఆర్) తప్పు
4) (ఎ) తప్పు, (ఆర్) నిజం

14. **కాకతీయుల కాలం నాటి ప్రసిద్ధ చెరువులు, వాటిని నిర్మించిన వారి పేర్లతో జతపరచండి.**
ఎ. కే సముద్రం 1. మైలాంబ
బి. రామప్ప చెరువు 2. ప్రోలరాజు 1
సి. ఘనపూర్ చెరువు 3. గణపతి దేవా
డి. బయ్యారం చెరువు 4. రేచర్ల రుద్ర
1) ఎ–2, బి–4, సి–1, డి–3
2) ఎ–2, బి–1, సి–4, డి–3
3) ఎ–1, బి–2, సి–4, డి–3
4) ఎ–2, బి–4, సి–3, డి–1

15. **కింది వాటిలో ఏది ఆరు సూత్రాల పథకాల్లో లేదు?**
1) ఒక ప్రత్యేక రాష్ట్ర ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటు చేయడం
2) ఒక కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని హైదరాబాద్‌లో స్థాపించడం
3) రెండు హైకోర్టులు ఒకటి ఆంధ్రాకు, మరొకటి తెలంగాణకు ఏర్పాటు చేయడం
4) ఉద్యోగ నియామకాలకు, ప్రమోషన్లకు స్థానికులకు ప్రాధాన్యతనివ్వడం

16. **కింది సంస్థలు, వాటిని స్థాపించిన వారితో జతపరచండి.**

ఎ. తెలంగాణ ఎన్‌జీవో	1. ఆకుల భూమయ్య
బి. తెలంగాణ స్టడీ సర్కిల్	2. ఆలె నరేంద్ర
సి. తెలంగాణ ఐక్యవేదిక	3. గాదె ఇన్నయ్య
డి. తెలంగాణ సాధన సమితి	4. కేఆర్ ఆమోస్

1) ఎ–1, బి–3, సి–4, డి–2 2) ఎ–4, బి–3, సి–1, డి–2
3) ఎ–3, బి–4, సి–2, డి–1 4) ఎ–4, బి–1, సి–3, డి–2

17. **కింది తెలంగాణ జాతరలను అవి జరిగే ప్రదేశాలతో జతపరచండి.**

ఎ. నాగోబా జాతర	1. ముత్యంపేట
బి. ఏడుపాయల జాతర	2. కేస్లాపూర్
సి. సమ్మక్క సారక్క జాతర	3. మేడారం
డి. కొండగట్టు అంజన్న జాతర	4. నాగసాని పల్లె

1) ఎ–4, బి–3, సి–2, డి–1 2) ఎ–2, బి–4, సి–3, డి–1
3) ఎ–3, బి–2, సి–1, డి–4 4) ఎ–4, బి–1, సి–2, డి–3

18. **కింది వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ) : విద్యార్థులు – తెలంగాణ ఉద్యమం ఎల్లప్పుడూ విడదీయలేనివి
కారణం (ఆర్) : 2009, నవంబర్ 28న పోలీసు అధికారులు కేసీఆర్‌ను అరెస్ట్ చేయడానికి కరీంనగర్‌లోని ఉత్తర తెలంగాణ భవనానికి చేరుకొన్నారు
1) (ఎ), (ఆర్) నిజం, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2) (ఎ), (ఆర్) నిజం, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3) (ఎ) నిజం, (ఆర్) తప్పు
4) (ఎ) తప్పు, (ఆర్) నిజం

19. **కింది వాటిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో సంబంధం లేని వారు?**
1) ఆరుట్ల రామచంద్రారెడ్డి
2) చండ్ర రాజేశ్వరరావు
3) కొండా వెంకట రంగారెడ్డి
4) దేవులపల్లి వేంకటేశ్వరరావు

20. **కాకతీయుల కాలంలో భూములు అనేక విభాగాలుగా ఉండేవి. అచ్చుకట్టు భూములు అంటే?**
1) మెట్ట భూములు
2) నీటు పారుదుల ఉన్న భూములు
3) తోట భూములు
4) మేత భూములు

జవాబులు

1.3	2.1	3.3	4.1	5.3
6.1	7.1	8.1	9.4	10.4
11.2	12.2	13.1	14.4	15.3
16.2	17.2	18.2	19.3	20.2

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్